తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, జనవరి 21, 2026 | సంపుటి-2 సంచిక-32 పేజీలు-12

The Largest Readers Local Digital Daily


## బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు

- నర్సాపూర్ మున్సిపాలిటీకి మహిళా సంఘాలకు ,66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ దబ్బులు పంపిణీ
- మహిళా పెట్రోల్ బంక్ స్థల సేకరణ జరుగుతుంది
- ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం
- వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ
- కార్మిక ,గనుల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి, వివేక్ వెంకటస్వామి

6



# మోనార్క్ ఎంపీడీవోపై వేటు!

- సిరి కథనంపై కదిలిన కలెక్టర్
- మునిపల్లి ఎంపీడీవో హరినందన్ రావు బదిలీ
- హర్షం వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

3


సిరి

మోనార్క్ ఎంపీడీవోపై

చర్యలేవి?

కలెక్టర్ మౌనం వెనుక అర్థం ఏమిటో ?

అవినీతికి పాల్పడుతున్న అధికారిపై ఉన్నతాధికారులకు కిందిస్థాయి సిబ్బంది ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక ఎవరి ప్రమేయం ఉందనే సందేహాలు కలుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల అభివృద్ధి అధికారి హరినందన్‌రావు అవినీతి, వేధింపులపై సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కు మండలంలోని కార్యదర్శులు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎవరైనా ప్రభుత్వ అధికారి అవినీతికి పాల్పడుతున్నట్లు సామాన్యుల నుండి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించే జిల్లా కలెక్టర్ అదే శాఖలో పనిచేస్తున్నకార్యదర్శులు నేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలకు


GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE
SANGAREDDY DISTRICT
Present : P.Pravinya, I.A.S,

Procs.No.B1/ 453/ZPP/2025-1 Dated: 19 .01.2026

Sub: ZPP Sangareddy – MPDOs - Estt., - Certain allegations involving financial misconduct, demand of bribe, use of obscene and un parliamentary language against Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally of Sangareddy District – Departmental proceedings Issued - Transferred and posted as Mandal Parishad Development Officer, Mandal Praja Parishad Kalher of Sangareddy District on disciplinary grounds - Orders – Issued.

Ref: 1. G.O Ms No.87 (Fin HRM.I) Deptt, Dt:31.07.2024.
2. Representation of Panchayat Secretaries, Munipally Mandal, Dt: 27.12.2025.
3. This office Show Cause Notice No. B1/453/2025, Dt: 03.01.2026
4. Explanation of the individual, Dt: 12.01.2026
5. This office Charge Memo No. B1/453/2025-2, Dt: 19 .01.2026
6. This office Procs. No. B1/1272/ZP/2025-1, Dt: 24.11.2025

****

ORDER:

The Panchayat Secretaries of Munipally Mandal have made certain allegations against Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally like demanding bribe for regularization of services, demanding money for diesel and meals during official visits, using obscene and un parliamentary Language , insulting Panchayat Secretaries including district administration, conducting meetings without prior intimation, created nuisance with his rude behavior during GP elections, etc., vide reference 2nd cited above.

Accordingly, a Show Cause notice has been issued to Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally and directed him to submit his explanation on the above allegations made against him immediately vide reference 3rd cited. In turn, he has submitted his explanation and found not convinced & it prima facie disclose of violation of Rule 3 of Conduct Rules, 1964.

And whereas, the above said allegations are under detail examination and the disciplinary proceedings have been initiated against him under the relevant provision of Telangana CCA Rules, 1991 vide reference 5th cited.

And whereas, it is considered administratively expedient that, the officer should not be continued in the same station as his continuance may influence the enquiry and witnesses and in order to ensure a fair, transparent and impartial conduct of the disciplinary proceedings.

Now therefore, in the interest of administration, Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally is hereby transferred and posted as MPDO, MPP, Kalher of Sangareddy district in the existing clear vacancy under pending disciplinary proceedings against him and he is relieved from the post of MPDO, MPP, Munipally on the afternoon of 19 .01.2026 with instructions to take over the charge of the post of MPDO, MPP, Kalher from Sri K.Maheshwar Rao, MPO, MPP Nagalgidda presently working as MPDO, MPP, Kalher on re deployment basis and report compliance.


-2-

Subsequently, the services of Sri Anjaiah, Supdt, MPP, Kohir are hereby placed full additional charge to the post of the MPDO, MPP Munipally until further orders and directed to assume the charge of the post of MPDO, MPP, Munipally immediately and report compliance.

Consequently, the services of Sri P. Maheshwar Rao, MPO, MPP, Nagalgidda presently working as MPDO, MPP, Kalher on redeployment basis under reference 6th cited are hereby withdrawn and he is directed to report before the MPDO, MPP, Nagalgidda duly handing over the complete charge of the post of MPDO, MPP, Kalher to Sri M.Harinandhan Rao, MPDO immediately.

The Mandal Parishad Development Officer, Mandal Praja Parishad , Munipally, Kalher, Kohir & Nagalgidda are directed to take action accordingly and report compliance.

Collector & District Magistrate
Sangareddy District

To
Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally
Sri P.Maheshwar Rao, MPO, MPP, Nagalgidda presently working as MPDO, MPP, Kalher on redeployment basis.
Sri Anjaiah, Supdt, MPP, Kohir ( Through MPDO, MPP, Kohir)
Copy to MPDO, MPP, Munipally, Kalher, Kohir & Nagalgidda.
Copy submitted to the Commissioner, PR & RE, Hyderabad for favour of kind information.
Copy to the Additional Collector(LB), Sangareddy for information.
Copy to the CEO, ZPP, Sangareddy for information.
Copy to the DRDO,DRDA Sangareddy for information.
Copy to the DPO, Sangareddy for information.
Copy to the DTO Sangareddy for necessary action.
Copy to the STO, Sadashivpet , Narayankhed & Zaheerabad for necessary action.
Copy to CC to District Collector, Sangareddy
Copy to Stock File.

ఆర్థిక దుష్ప్రవర్తన.. లంచాల వేధింపు... అసభ్యకరమైన భాష వాడకం.. కిందిస్థాయి ఉద్యోగులపై వేధింపుల కారణంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఎంపీడీవో హరి నందన్ రావుపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వేటు వేశారు. అతన్ని మునిపల్లి మండలం నుండి కల్హేర్ మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 12న సిరి దినపత్రికలో మోనార్క్ ఎంపీడీవో పై చర్యలేవి?.. కలెక్టర్ మౌనం వెనుక అర్థం ఏమిటో..? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి కలెక్టర్ తీవ్రస్థాయిలో స్పందించారు. వెంటనే అతనిపై విచారణ జరిపి ఆరోపణలు రుజువైనందున బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




## అక్రమమైనా.. సక్రమమే!?

- దబ్బులు ఇస్తే దాక్యుమెంట్లు సిద్ధం
- సాక్షి సంతకాలు లేకున్నా రిజిస్ట్రేషన్
- లంచాలమయంగా తూప్రాన్ సబ్ రిజిస్టర్ కార్యాలయం
- జూనియర్ అసిస్టెంట్ తోనే ఏళ్ల తరబడి కొనసాగింపు

దబ్బులు ఇస్తే ఎలాంటి భూమి అయినా సరే రిజిస్ట్రేషన్ చేయడం ఇక్కడి అధికారులకు, సిబ్బందికి అలవాటుగా మారింది... రిజిస్ట్రేషన్ చేయడానికి నియమ నిబంధనలు ఇక్కడ పనిచేయవు.. నోట్ల కట్టలు అప్పగిస్తే సాక్షుల సంతకాలు సైతం అవసరం లేదు.. సరియైన పత్రాలు లేకున్నా రిజిస్ట్రేషన్ చేయడం ఇక్కడి కార్యాలయంలో నిత్యకృత్యం.. ఇది ఎక్కడో కాదు.. లంచాల కేంద్రంగా మారిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే తంతు..

తూప్రాన్, (సిరిన్యూస్)

4

## కార్మికుల ఆరోగ్య భద్రతపై స్పందించిన ఆవుల రాజిరెడ్డి

- ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై మంత్రి వివేక్ ను విజ్ఞప్తి చేసిన రాజిరెడ్డి
- బోర్పట్లలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి
- ఆసుపత్రి మంజూరు అయితే చిరస్థాయిగా రాజిరెడ్డికి గుర్తింపు

3

వేలాదిమంది కార్మికులు పరిశ్రమలలో పని చేస్తున్నప్పటికీ వారికి వైద్య పరంగా సరియైన చికిత్సలు అందడం లేదు. కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిరి దినపత్రికలో ఈనెల 5వ తేదీన కార్మికుల ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకం? అని శీర్షికన ప్రచురించిన కథనానికి టిపిసిసి జనరల్ సెక్రటరీ, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పందించారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆయన మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందించారు.



హత్నూర, (సిరిన్యూస్)



## టికెట్ల కోసం పోటాపోటి

మున్సిపాలిటీల్లో మొదలైన పొలిటికల్ హీట్

- బల్దియా ల్లో ఆశావహుల ముమ్మర ప్రయత్నాలు
- ఆయా పార్టీల నేతల చుట్టూ చక్కర్లు
- పార్టీ ముఖ్యులతో మాటా మంతి.. రాజకీయ వ్యూహాలు
- ప్రధాన పార్టీల్లో తీవ్ర పోటీ
- ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ
- ఒక్కో వార్డుకు ఇద్దరి నుంచి ముగ్గురు ప్రయత్నాలు

5

# వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం

- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర చేస్తున్న మోడీ
- కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ ని బొందపెట్టి రాహుల్ ను ప్రధాని ని చేస్తాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**మెదక్ ప్రతినిధి:జనవరి 20(సిరి న్యూస్)** వీబీజీ రామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండి పడ్డారు.పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. స్కీమ్ ను మార్చడ మంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం చట్టం తేవడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం తేవడం మూలంగా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తు న్నదన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీజీ రామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పు బట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీ ర్యం చేయాలనే దురుద్దేశం తోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రా లపైమోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్న మేనని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యా ప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదిం చడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూ పారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత.. భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టా న్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేశారు డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజ నేయులు గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో




బీజేపీ పాత్ర లేదన్నారు. మహాత్ముని పేరు ఎక్కడ కనిపిం చవద్దు అని బీజేపీ నేతలు అంటున్నారని విమర్శించారు. కార్పొరేట్ పెట్టుబడుదారులైన ఆదాని, అంబాని లకు లక్షల కోట్లు కట్టపెడుతున్నారని విమర్శించారు. బీజేపీ మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తుందని విమర్శిం చారు.కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి పేదల సమస్యలు తెలుసుకున్నా డన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని బొందపెట్టి రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామన్నారు. బీజేపీ బ్యాంకులని సర్వనాశనం చేస్తుందన్నారు.26 న గ్రామ సభలు పెట్టి తీర్మాణాలు చేసి కొత్త చట్టం రద్దు కోసం కేంద్రనికి పంపాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తొలగొస్తే ఊరుకోమని హెచ్చరించారు.మెదక్ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో రూ 85 కోట్లు నిధులు మెదక్ మున్సిపల్ అభివృద్ధి కి తీసుకొచ్చారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగు మున్సిపాలిటీలు కైవసం చేసుకుం టామని ధీమా వ్యక్తం చేశారు.యువ ఎమ్మెల్యే కు విజన్ ఉందని,ఏడుపాయల కు 35 కోట్లు తెచ్చామన్నారు. మెదక్ అభివృద్ధి జరగలంటే అన్ని మున్సిపాలిటీలు గెలు వాలన్నారు.శోకాజ్ లీడర్లు డ్రామాలు చేస్తున్నారని, అటువంటి దుర్మార్గులను తరిమి కొడుతామన్నారు.క్ర మశిక్షణ ఉల్లంగిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. టికెట్ రాని వారికి సరైన గుర్తింపు ఇస్తామన్నారు.అనం తరం చౌరస్తా లో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్య క్షులు ఆవుల గోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావ్




,మేడి మధుసూదన్ రావ్,రాగి అశోక్, సరాఫ్ యా దగిరి, శ్రీనివాస్ చౌదరి, ముత్యం గౌడ్,హరిత, జ్యోతి, అశ్విని, శివ రామకృష్ణ, గాడి రమేష్ సునీల్ స్వ రూప కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్,లింగం,,ప్రభాకర్, నాగరాజు, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ పాల్గొన్నారు.



# ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- భూ భారతి దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మంగళవారం కొల్చారం మండలంలో విస్తృతంగా పర్యటిం చిన జిల్లా కలెక్టర్
- కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయం ,ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**కొల్చారం డిసెంబర్ 20 (సిరి న్యూస్)** మండల కేంద్రమైన కొల్చారంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు మంగళవారం నాడు బూతు లెవల్ అధి కారులతో సమావేశం నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. భూ రికార్డులు భద్రత పరచడం కోసం తహసిల్దార్ కు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ సెలబస్ ను అడిగి తెలుసుకున్నారు. డ్రాప్ అవుట్ లు ఉండొద్దని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యలో అత్యధిక ఫలితాలు సాధించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకా వాలని, సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం కావాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,కాలేజీ ఉపన్యాసకులు,వి ద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.



# మోనార్క్ ఎంపీడీవోపై వేటు!

- సిరి కథనంపై కదిలిన కలెక్టర్
- మునిపల్లి ఎంపీడీవో హరినందన్ రావు బదిలీ
- హర్షం వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) ఆర్థిక దుష్ప్రవర్తన.. లంచాల వేధింపు... అసభ్యకరమైన భాష వాడకం.. కిందిస్థాయి ఉద్యోగులపై వేధింపుల కారణంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఎంపీడీవో హరి నందన్ రావుపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వేటు వేశారు. అతన్ని మునిపల్లి మండలం నుండి కల్హేర్ మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 12న సిరి దినపత్రికలో మోనార్క్ ఎంపీడీవో పై చర్యలేవి?.. కలెక్టర్ మౌనం వెనుక అర్థం ఏమిటో..? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి కలెక్టర్ తీవ్రస్థాయిలో స్పందించారు. వెంటనే అతనిపై విచారణ జరిపి ఆరోపణలు రుజువైనందున బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో హరి నందన్ రావు మండలంలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులపై వేధింపులకు గురి చేయడమే కాకుండా లంచాల పేరుతో ఆర్థిక దాడికి పాల్పడడం.. సిబ్బందిపై అసభ్యకరమైన పదజాలం వినియోగిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అనేకమార్లు ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదు. దీంతో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు అంతా ఏకమై ప్రజావాణిలో నేరుగా జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఎంపీడీవో పై ఫిర్యాదు చేశారు. తాము మండలంలో పనిచేయమని, ఎంపీడీవోను బదిలీ చేస్తారా.. లేదంటే మమ్మల్ని బదిలీ చేస్తారా అంటూ ఆవేదనను కలెక్టర్ ముందు వ్యక్తం చేశారు. అయినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఎంపీడీవో హరి నందన్ రావు చర్యలు మరింత పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సిరి దినపత్రిక ఎంపీడీవో ఆగడాలపై ప్రత్యేక కథనం ప్రచురించడం తెలిసిందే. ఎంపీడీవో పై సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడంలో మౌనం వహిస్తున్నారని పతాక శీర్షికలో ప్రచురించడంతో కలెక్టర్ తీవ్రస్థాయిలో స్పందించారు. వెంటనే ఎంపీడీవో హరి నందన్ రావుపై విచారణ చేపట్టి అతన్ని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE
SANGAREDDY DISTRICT
Present : P.Pravinya, I.A.S,

Procs.No.B1/ 453/ZPP/2025-1 — Dated: 19 .01.2026

Sub: ZPP Sangareddy – MPDOs - Estt., - Certain allegations involving financial misconduct, demand of bribe, use of obscene and un parliamentary language against Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally of Sangareddy District – Departmental proceedings Issued - Transferred and posted as Mandal Parishad Development Officer, Mandal Praja Parishad Kalher of Sangareddy District on disciplinary grounds - Orders – Issued.

Ref: 1. G.O Ms No.87 (Fin HRM.I) Deptt, Dt:31.07.2024.
2. Representation of Panchayat Secretaries, Munipally Mandal, Dt: 27.12.2025.
3. This office Show Cause Notice No. B1/453/2025, Dt: 03.01.2026
4. Explanation of the individual, Dt: 12.01.2026
5. This office Charge Memo No. B1/453/2025-2, Dt: 19 .01.2026
6. This office Procs. No. B1/1272/ZP/2025-1, Dt: 24.11.2025

* * * *

ORDER:

The Panchayat Secretaries of Munipally Mandal have made certain allegations against Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally like demanding bribe for regularization of services, demanding money for diesel and meals during official visits, using obscene and un parliamentary Language , insulting Panchayat Secretaries including district administration, conducting meetings without prior intimation, created nuisance with his rude behavior during GP elections, etc., vide reference 2nd cited above.

Accordingly, a Show Cause notice has been issued to Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally and directed him to submit his explanation on the above allegations made against him immediately vide reference 3rd cited. In turn, he has submitted his explanation and found not convinced & it prima facie disclose of violation of Rule 3 of Conduct Rules, 1964.

And whereas, the above said allegations are under detail examination and the disciplinary proceedings have been initiated against him under the relevant provision of Telangana CCA Rules, 1991 vide reference 5th cited.

And whereas, it is considered administratively expedient that, the officer should not be continued in the same station as his continuance may influence the enquiry and witnesses and in order to ensure a fair, transparent and impartial conduct of the disciplinary proceedings.

Now therefore, in the interest of administration, Sri M.Harinandhan Rao MPDO, MPP Munipally is hereby transferred and posted as MPDO, MPP, K[illegible] Sangareddy district in the existing clear vacancy under pending [illegible] proceedings against him and he is relieved from the post of MPDO, [illegible] on the afternoon of 19 .01.2026 with instructions to take over [illegible] post of MPDO, MPP, Kalher from Sri K.Maheshwar Rao, MP[illegible] presently working as MPDO, MPP, Kalher on re deployme[illegible] compliance.

-2-

Subsequently, the services of Sri Anjaiah, Supdt, MP[illegible] placed full additional charge to the post of the MPDO, MPP Mun[illegible] orders and directed to assume the charge of the post of MPDO, [illegible] immediately and report compliance.

Consequently, the services of Sri P. Maheshwar Rao, MPO, MPP, Nagalgid[illegible] presently working as MPDO, MPP, Kalher on redeployment basis under referen[illegible] 6th cited are hereby withdrawn and he is directed to report before the MPDO, M[illegible] Nagalgidda duly handing over the complete charge of the post of MPDO, M[illegible] Kalher to Sri M.Harinandhan Rao, MPDO immediately.

The Mandal Parishad Development Officer, Mandal Praja Parisha[illegible] Munipally, Kalher, Kohir & Nagalgidda are directed to take action accordi[illegible] and report compliance.

Collector & District Magistrat[illegible]
Sangareddy District

To
Sri M.Harinandhan Rao, MPDO, MPP Munipally
Sri P.Maheshwar Rao, MPO, MPP, Nagalgidda presently working as MPDO, MP[illegible] Kalher on redeployment basis.
Sri Anjaiah, Supdt, MPP, Kohir ( Through MPDO, MPP, Kohir)
Copy to MPDO, MPP, Munipally, Kalher, Kohir & Nagalgidda.
Copy submitted to the Commissioner, PR & RE, Hyderabad for favour of kind information.
Copy to the Additional Collector(LB), Sangareddy for information.
Copy to the CEO, ZPP, Sangareddy for information.
Copy to the DRDO,DRDA Sangareddy for information.
Copy to the DPO, Sangareddy for information.
Copy to the DTO Sangareddy for necessary action.
Copy to the STO, Sadashivpet , Narayankhed & Zaheerabad for necessary action.
Copy to CC to District Collector, Sangareddy
Copy to Stock File.







## సిరి పత్రికకు అభినందనలు తెలిపిన కార్యదర్శులు..

మునిపల్లి ఎంపీడీవో హరి నందన్ రావు ఆగడాలపై సిరి దినపత్రికలో ప్రచురించిన కథనానికి కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవడంతో కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. ఆర్థిక, మానసిక శోభకు గురి చేస్తూ సిబ్బందిపై వేధింపులకు పాల్పడిన ఎంపీడీవోను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఎందుకు కృషిచేసిన సిరి పత్రిక యాజమాన్యానికి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# కార్మికుల ఆరోగ్య భద్రతపై స్పందించిన ఆవుల రాజిరెడ్డి

- ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై మంత్రి వివేక్ ను విజ్ఞప్తి చేసిన రాజిరెడ్డి
- బోర్పట్లలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి
- ఆసుపత్రి మంజూరు అయితే చిరస్థాయిగా రాజిరెడ్డికి గుర్తింపు

**హత్నూర, జనవరి 20(సిరిన్యూస్):** వేలాది మంది కార్మికులు పరిశ్రమలలో పనిచేస్తున్నప్పటికీ వారికి వైద్య పరంగా సరియైన చికిత్సలు అందడం లేదు. కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిరి దినపత్రికలో ఈనెల 5వ తేదీన కార్మికుల ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకం ? అని శీర్షికన ప్రచురించిన కథనానికి టిపిసిసి జనరల్ సెక్రటరీ, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పందించారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆయన మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందించారు. హత్నూర మండలం పరిసర ప్రాంతాలు ఉక్కు పరిశ్రమలు, ఔషధ యూనిట్లు, అనేక మధ్యస్థ, భారీ పరిశ్రమల స్థాపనతో వేగవంతమైన పారిశ్రామిక వృద్ధిని చూస్తున్నాయన్నారు. గణనీయమైన సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ఈ పారిశ్రామిక యూనిట్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. బీమా చేయబడిన కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ హత్నూర మండలంలో లేదా సమీపంలో ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం వల్ల వైద్య సంరక్షణలో జాప్యం, ఆర్థిక భారం ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోయారు. ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితులు, వృత్తిపరమైన ప్రమాదాల సమయంలో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వెంటనే హత్నూర మండల కేంద్రంలో బోర్పట్ల గ్రామంలో ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయడం వల్ల వేలాది మంది బీమా చేయబడిన కార్మికులు వారి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

AAVULA RAJIREDDY
GENERAL SECRETARY
Telangana Pradesh Congress committee
Incharge-Narsapur Constituency

Date : 20-01-2026

Lr.No:04/NSP/ARR/ 2026

To,
Shri. Gaddam Vivek Venkatswamy Garu,
Hon'ble Minister for Labour, Employment Training & Factories, Mines & Geology,
Govt. of Telangana.

Subject: Request for sanction of an ESI Hospital at Borpatla Village, Hathnoora Mandal, Sangareddy District – Reg.

Respected Sir,

I respectfully submit this representation seeking the kind intervention of the Government for the sanction of an Employees' State Insurance (ESI) Hospital at Borpatla Village, Hathnoora Mandal in Sangareddy District.

Hathnoora Mandal and its surrounding areas are witnessing rapid industrial growth, with the establishment of Steel industries, pharmaceutical units, and several medium and large-scale industries. A significant number of workers and employees are directly and indirectly employed in these industrial units and are enrolled under the ESI scheme.

Despite the large concentration of insured workers, there is no ESI hospital or advanced ESI medical facility in or near Hathnoora Mandal. At present, ESI beneficiaries are compelled to travel long distances to access treatment, causing delays in medical care, financial burden, and hardship—especially during medical emergencies and occupational accidents.

In view of the growing industrial activity, increasing workforce, and the urgent need for accessible healthcare services, the sanctioning of an ESI Hospital at Borpatla Village Hathnoora Mandal would greatly benefit thousands of insured workers and their families. Such a facility would ensure timely medical treatment, reduce travel hardships, and strengthen social security for the working class.

Therefore, I humbly request the Hon'ble Minister to kindly consider this genuine demand and take necessary steps to sanction and establish an ESI Hospital at Borpatla Village Hathnoora Mandal, Sangareddy District, in the larger interest of industrial workers and public welfare.

I shall be highly grateful for your positive consideration.

Secy.(L) :-
Pl. examine & put up.

Yours Sincerely,
(Aavula Rajireddy)

Dr. G. VIVEK VENKATSWAMY
Hon'ble Minister for Labour, Employment Training, Factories, and Mines & Geology.

H.NO. 19-54/3, Vinayak Nagar Colony, Narsapur (V&M), Medak Dist.-[illegible]
Email: rajireddyaavula@yahoo.com
Cell: 9440383822, Office : [illegible]



# అక్రమమైనా.. సక్రమమే!?




- డబ్బులు ఇస్తే డాక్యుమెంట్లు సిద్ధం
- సాక్షి సంతకాలు లేకున్నా రిజిస్ట్రేషన్
- లంచాలమయంగా తూప్రాన్ సబ్ రిజిస్టర్ కార్యాలయం
- జూనియర్ అసిస్టెంట్ తోనే ఏళ్ల తరబడి కొనసాగింపు

**తూప్రాన్, జనవరి 20 (సిరిన్యూస్):** డబ్బులు ఇస్తే ఎలాంటి భూమి అయినా సరే రిజిస్ట్రేషన్ చేయడం ఇక్కడి అధికారులకు, సిబ్బందికి అలవాటుగా మారింది... రిజిస్ట్రేషన్ చేయడానికి నియమ నిబంధనలు ఇక్కడ పనిచేయవు... నోట్ల కట్టలు అప్పగిస్తే సాక్షుల సంతకాలు సైతం అవసరం లేదు.. సరియైన పత్రాలు లేకున్నా రిజిస్ట్రేషన్ చేయడం ఇక్కడి కార్యాలయంలో నిత్యకృత్యం.. ఇది ఎక్కడో కాదు.. లంచాల కేంద్రంగా మారిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే తంతు..

తూప్రాన్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కావాలంటే ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా అడిగినంత సొమ్మిస్తే అడిగిన తీరుగా డాక్యుమెంట్లు చేసి అప్పగిస్తామంటున్నారు రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది. గత సంవత్సరం నవంబర్ 20వ తేదీ నాడు డాక్యుమెంట్ నెంబర్ 4038 ద్వారా విస్తీర్ణం 93.33 గజాల డాక్యుమెంట్ కు అమ్మిన వారి, కొన్న వారి సాక్షుల సంతకాలు లేకుండా డాక్యుమెంట్ స్కాన్ చేసి అప్పగించారు. సదరు డాక్యుమెంటు చేసుకున్న రాయలి శ్రీనివాస్ అనే వ్యక్తి బ్యాంకు లోను కోసమై వెళ్ళగా అక్కడ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో లబోదిబోమంటూ శ్రీనివాస్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి అధికారులను నిలదీశారు. దీంతో నీళ్లునమిలిన అధికారులు అది ఎలా జరిగిందో తెలుసుకుంటామని డొంకతిరుగుడు మాటలు చెబుతున్నారని బాధితునితో పాటు పలువురు ఆరోపిస్తున్నారు. ఇదొక్కటే కాకుండా డాక్యుమెంట్ చేయాలంటే ఐదు నుండి పదివేల రూపాయలు లంచంగా ఇవ్వాల్సిందేనని నిత్యం లావాదేవీలు జరిపే వ్యాపారులు వాపోతున్నారు.

### జూనియర్ అసిస్టెంట్ తోనే కార్యకలాపాలు..

తూప్రాన్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తోనే రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. సంవత్సరాల తరబడి జూనియర్ అసిస్టెంట్ తో కాలం గడుపుతుండడంతో అవినీతి, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అంతా తానై వ్యవహరించడంతో నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. డబ్బులు ఇస్తే విక్రయదారులు కోరిన విధంగా డాక్యుమెంట్లను తయారు చేయించడం పరిపాటిగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లంచాలమయంగా మారిన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రెగ్యులర్ సబ్ రిజిస్టార్ ను నియమించాలని కోరుతున్నారు.

### ఉత్తర్వులు ఉన్నాయి.. శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్

తూప్రాన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ చేయడానికి తనకు అధికారులు అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తాము పాల్పడడం లేదు.

# రాగులతో ఉపయోగాలెన్నో!

- ఈరోజుల్లో రాగి జావా... రాగి రొట్టె ఎంతో అవసరం...
- డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి...



ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్



**మనోహరాబాద్, జనవరి 20. సిరి న్యూస్.** రాగులు అంటే తైదలు... వీటితో రాగి జావా, అంబలి... రాగి రొట్టె ఈరోజుల్లో ప్రతి మనిషికి ఎంతో అవసరం. ఆరోగ్యపరంగా మనిషికి జీవం పోస్తుంది.

### రాగులు తినేవారే భోగులు...

"రాగులు చల్లితే రేగులు మొలిచాయి"

అని సామెత... రాగులు చిట్టిగింజలే గానీ రేగంత ప్రమాణంలో పనిచేస్తాయి.

"సంకటి కోసం రాగులు గంజికోసం చోళ్లు" అని నానుడి. రాగుల్ని తైదలని, చోళ్ళు అని కూడా పిలుస్తారు. రాగులే సంపద ఒకప్పుడు మనకి.

రాగుల్ని తిరగట్లో విసరుతారు కాబట్టి పైన తిరిగే తిరగలి రాయిని రాగురాయి అంటారు.

."నట్టింట ఉండాది రాగుల రాసి",

పైరుకు రాగులు- భాగ్యానికి మేకలు" లాంటివి రాగిని సంపదగా భావించిన సామెతలు. రోగాలకు రాగులు, భోగాలకు బియ్యం అనేది కొత్త సామెత. రాగులతో ఈ క్రింది ఆహార పదార్థాలు తయారు చేసుకోవచ్చు అని ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

రాగి అన్నం: రాగుల్ని ఒక రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే కొద్దిసేపు తడి ఆరనిచ్చి దోరగా వేగించి ఎసట్లో పోసి వండిన రాగి అన్నాని వరన్నంలాగా కూర, పప్పు, పులుసులతో తినవచ్చు.

### రాగి రొట్టె:

రాగిపిండిలో కోడిగుడ్డు సొన, పాలు, వెన్న కలిపిన ముద్దతో చేసిన పుల్కా లేదా చపాతీలు ఎదిగే పిల్లలకు హితకరం.

### రాగిపాలు:

రాగి పిండిలో పంచదార కలిపి వేడినీళ్లు పోసి, బాగా కలిసేలా చిలికితే పాలమాదిరిగా అవుతాయి. పాలు సరిపడని పిల్లలకు, వృద్ధులకు మేలు చేస్తాయి. యాలకుల పొడి లాంటివి కలుపుకోవచ్చు.

### రాగి ఇడ్లీ:

రాగిరవ్వలో కొబ్బరి తురుము, కొంచెం బెల్లం, కిస్మిస్, జీడిపప్పు చేర్చి, నీళ్ళు పోసి ఇడ్లీ పిండిలా గరిట జారుగా కలిపి పనస ఆకు దొన్నెల్లో పెట్టి ఆవిరిమీద ఉడికిస్తారు. కోనసీమ పనస పొట్టెంకల్లాగా వండిన ఈ రాగి ఇడ్లీలు ఆరోగ్యదాయకం.

### రాగి మోదకాలు:

రాగిపిండిని వేడి నీటితో చపాతీపిండిలా కలిపి చిన్నచిన్న పూరీలు వత్తుకోవాలి. కొబ్బరి, బెల్లం పాకంపట్టి లౌజు ఉండలు కట్టి, వత్తిన పూరీలో ఉంచి మూసి, ఆవిరిమీద ఉడికిస్తారు.

### రాగులతో పులిహోర:

రాగులతోనూ, వరి బియ్యంతోనూ వేరువేరుగా అన్నం వండి, రెండు అన్నాల్నీ అరిటాకులో రాశిగా పోసి పసుపు, చింతపండురసమూ, ఉప్పు వగైరా కలిపి తాలింపు పెట్టి పులిహోర చేస్తారు. జీడిపప్పు అదనపు రుచినిస్తుంది.

### రాగి ఉండలతో టమాటాసూపు:

రాగి పిండిని చపాతీ పిండిలా మృదువుగా చేసి. చిన్నచిన్న ఉండలు కట్టి, ఆవిరిమీద ఉడికించి, టమాటా, ఇతర కూరగాయలతో సూపు తయారు చేసుకుని, ఈ ఉండల్ని ఆ సూపులో వేసి మరి కొద్దిసేపు ఉడికిస్తారు. ఈ ఉండల్ని సూపుతో నంజుకుంటూ తింటే రుచిగా ఉంటాయి.

### రాగులతో సూపు:

రాగిపిండిలో కొద్దిగా నెయ్యి వేసి దోరగా వేయించి, కూరగాయల ముక్కలు కలిపి కావలసిన సంబారాలతో కాచిన సూపుని కొత్తిమీర, మిరియాల పొడితో అలంకరిస్తే కమ్మని సూపు తయారవుతుంది.

### ఇవికాక ఇంకా:

రాగి పిండిలో కొద్దిగా గోధుమపిండి, జీలకర్ర కలిపి పలుచని దోసెలు వేసుకోవచ్చు. రుబ్బిన మినప్పిండిలో రాగిపిండి కలిపి గారెలు, ఉల్లి, మిర్చి ముక్కలతోపకోడీలు వండుకోవచ్చు. రాగిరవ్వతో ఉప్మాచేసుకోవచ్చు, పెరుగు ఉల్లి, మిర్చి ముక్కలు కలిపి ఉప్మా వండితే రాగి చల్లపిండి అంటారు. రాగిపిండితో మైసూరు బజ్జీలు కూడా వండుతారు. రాగి పిండి హల్వా, కేసరి, బర్ఫీ కమ్మగా ఉంటాయి. రాగిలడ్లు, చక్రాలు, చేగోడీలు ఇప్పుడు బాగా ప్రసిద్ధిలో ఉన్నాయి. రాగిపిండితో పాల తాలికలూ చేసుకోవచ్చు.మైదాకు బదులుగా రాగిపిండికి ప్రాధాన్యత పెరిగితే మన ఆరోగ్యాలు చక్కబడతాయి. చిరుధాన్యాల్లో రాగులు చిట్టి గింజలు! కయ్యదేవర నిఘంటువులో నర్తకి, మధూలిక అని వీటిని పిలిచారు. తీపిగా వగరుగా ఉంటాయి. ఆరోగ్యపరంగా ఎన్నో ఉపయోగాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. రక్త ధాతువృద్ధికి తోడ్పడతాయి. తేలికగా అరుగుతాయి. బలకరం,తృప్తినిస్తాయి. వాతాన్ని, పైత్యాన్ని, కఫాన్ని తగ్గిస్తాయి. బీపీ, గుండె జబ్బులు, షుగరు, కొవ్వుల్ని అదుపు చేస్తాయి. రోజుకి 100 గ్రాముల రాగులు తింటే రక్తంలో షుగరు, చెడ్డకొవ్వు తగ్గి, మంచి కొవ్వు పెరగటాన్ని శాస్త్రవేత్తలు గమనించారు. ఎముక పుష్టికోసం రాగులే ముఖ్యం. దీనిలోని ఫైబరు రక్తంలోకి షుగరు, కొవ్వు వెంటనే చేర కుండా ఆలస్యం చేస్తుంది. స్థూలకాయం, షుగరువ్యాధి, గుండె జబ్బుల్లో రాగులు తప్పనిసరి ఔషధం అందుకే! రాగి తరవాణి దండిగా ఉంటుందని, కాయకష్టం చేసుకునేవారికి అనుకూలంగా ఉంటుందనీ, కఫదోషాన్ని తగ్గిస్తుందన్నాడు చరకుడు.




# టికెట్ల కోసం పోటాపోటీ

## మున్సిపాలిటీల్లో మొదలైన పొలిటికల్ హీట్

**మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావాహులు టికెట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తు న్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు, ముఖ్య నేతల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో కలిసి వచ్చిన వారు తమకే పార్టీ టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు. పార్టీ టికెట్ వస్తే గెలుపు సులభం అవుతుందని భావిస్తున్న ఆశావహులు ఎలాగైనా టికెట్ సాధించాలని అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.**

- బల్దియా ల్లో ఆశావహుల ముమ్మర ప్రయత్నాలు
- ఆయా పార్టీల నేతల చుట్టూ చక్కర్లు
- పార్టీ ముఖ్యులతో మాటా మంతి.. రాజకీయ వ్యూహాలు
- ప్రధాన పార్టీల్లో తీవ్ర పోటీ
- ఆశావాహుళ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ
- ఒక్కో వార్డుకు ఇద్దరి నుంచి ముగ్గురు ప్రయత్నాలు

మెదక్ ప్రతినిధి:జనవరి 20(సిరి న్యూస్) అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని వార్డుల్లో బీఆర్ఎస్, బీజేపీలోనూ టికెట్ల కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఆయితే, ఆశావహుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను, వినతులను తీసుకుంటున్న నాయకులు గెలిచే వారికే టికెట్ ఉంటుందని, సర్వేల ఆధారంగా అభ్యర్థిత్వాలను ఖరారు చేస్తామని చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 19 మున్సిపాలిటీల్లో 410 వార్డులు ఉన్నాయి. ఇప్పటికే వార్డుల వారిగా, మునిసిపల్ చైర్మన్ల రిజ ర్వేషన్లు సైతం ఖరారు అయ్యాయి. ఈ నేపథ్యంలో టికెట్ల కోసం ఆశావహుల మధ్య పోటా పోటీ నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ల గోల ఎక్కువగా కనిపి స్తోంది. ఒక్కో వార్డు కౌన్సిలర్ స్థానానికి ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతున్నారు. ఈ వ్యవహారం ఆయా పార్టీల్లో కొంత గందరగోళా నికి దారి తీసే అవకాశాలు కనిపి స్తున్నాయి. ఎలాగైనా తాము బరిలో ఉంటామని, అవ సరమైతే స్వతంత్రంగానైనా పోటీ చేయాలని యోచనలో ఆశావహులు ఉన్నారు. దీంతో ఈ పార్టీలకు రెబల్స్ బెడద పొంచి ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో గ్రూపు విభేదాలు ఎక్కువ గా ఉన్న నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి నెలకొంది.ఉమ్మడి జిల్లాలోని కొన్ని నియో జకవర్గాల్లో అధికార పార్టీ క్యాడర్ రెండు, మూడు గ్రూపులుగా విడిపోయిన విషయం తె లిసిందే. ఇప్పుడు ఇలాంటి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు గందరగోళానికి దారి తీసే అవ కాశాలు ఉన్నాయి. తమ వర్గానికి టికెట్లు దక్కించుకు నేందుకు ఆయా నేతలు పట్టుబట్టే అవకాశం ఉండడం తో అధికార పార్టీ ఈ సమస్యను ఎలా అధిగమిస్తోం దనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. అయితే టికెట్లు ఖరారు కోసం ఆశావహుల నుంచి కాంగ్రెస్ వార్డుల భారీగా దరఖాస్తులు స్వీకరిస్తోంది. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పార్టీ అధిష్టానం పరిశీ లించి గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇవ్వా లని నిర్ణ యించినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### బీఆర్ఎస్ పోటీలో ఉండే అభ్యర్థుల కోసం కసరత్తు

మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రి య పూర్తికావడం, క్యాబినెట్ సైతం ఎన్నికలకు ఓకే చెప్ప డంతో ఎప్పుడైనా షెడ్యూల్ వ చ్చే అవకాశం ఉంది. ఈ నేప ధ్యంలో ప్రధాన ప్రతిపక్షమై న బీఆర్ఎస్ పోటీలో ఉండే అభ్యర్థుల కోసం కసరత్తు ప్రారంభించింది. గతంలో జరిగిన మునిసిపల్ ఎన్నికల సమయంలో ఆ పార్టీ అధికారంలో ఉండడంతో మూడు మునిసిపాలిటీ లను ఆ పార్టీనే కైవసం చేసుకుంది. అయితే జిల్లాలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆశించిన సర్పంచ్ స్థానాలను గెలుచుకోనప్పటికీ మిశ్రమ ఫలితాలు వచ్చాయి. దీంతో ఆ పార్టీ మునిసిపల్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఆయా మునిసిపాలిటీల్లోని అన్ని వార్డు స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహుల జాబితాను సిద్ధం చేస్తు న్నారు. కొన్ని వార్డుల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు పలువురు ఆశావహులు పోటీ పడుతున్నారు. రిజర్వేషన్లు కలిసి వచ్చిన పలువురు అభ్యర్థులు స్థానికంగా ఎమ్మెల్యే లు,మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలను ఆశ్రయిస్తున్నారు. ఆయా మునిసిపాలి టీలో సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక లను సిద్ధం చేస్తున్నారు.

### టికెట్ కోసం ముందు జాగ్రత్తగా

కాంగ్రెస్, బీఆర్ఎస్ టికెట్ రేసులో ఉన్న కొందరు ఆశావహులు బీజేపీ వైపు కూడా చూస్తున్నారు. ఒకవేళ అక్కడ టికెట్లు దక్కకపోతే బీజేపీ టికెట్ కోసం ముందు జాగ్రత్తగా ఆ పార్టీ ముఖ్య నేతలతో టచ్లో ఉన్నారు. చాలా ఏళ్లుగా పార్టీలో ఉంటూ సేవలందిస్తూ భంగపాటుకు గురైన నాయకుల నుంచి కూడా పోటీ నెలకొనడంతో బీజేపీ టికెట్ల కోసం ఆశావహుల సంఖ్య రెట్టింపు అవుతోంది. అయితే మెదక్, రామాయంపేట, సంగారెడ్డి, జిన్నారం, తూప్రాన్ తదితర మునిసిపాలి టీలో కొన్ని వార్డుల్లో పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులే బీజేపీకి కరువవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా మునిసిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ టికెట్ దక్కని పక్షంలో తమకు టికెట్ ఇస్తే ఎన్నికల ఖర్చు పెట్టు కుంటామని కొందరు ఆశావహులు ముందస్తుగా బీజేపీ నాయక త్వానికి విజ్ఞప్తి చేస్తుండడం.. ఆ పార్టీ వర్గాల్లో అంతర్గత కలహాలకు తావి స్తోంది. మొత్తం మీద మూడు ప్రధాన పార్టీల్లో టికెట్ల కోసం పోటాపోటీ నెలకొంటుండ డంతో. బల్దియాల్లో రాజకీయం వేడెక్కుతోంది.









# బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు

- నర్సాపూర్ మున్సిపాలిటీకి మహిళా సంఘాలకు , **66,93,541** రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ
- మహిళా పెట్రోల్ బంక్ స్థల సేకరణ జరుగుతుంది
- ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం
- ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలి
- వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ
- కార్మిక ,గనుల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి, వివేక్ వెంకటస్వామి

**నర్సాపూర్ జనవరి 20 (సిరి న్యూస్)** ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని మంగళ వారం నర్సాపూర్ మార్కెట్ యార్డులో సమావేశం నిర్వ హించారు ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి వివేక్ వెంక టస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ లు ముఖ్య అతిధులుగా హాజర య్యారు మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కోటి మహిళలను కోటిశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ఆర్థిక భద్రత కల్పిస్తుంది మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09, 46,721 వడ్డీ లేని రుణాల పంపిణీ నర్సాపూర్ మున్సి పాలిటీకి 157 మహిళా సంఘాలకు 66,93, 541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ చేశారు జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ లకోసం స్థల సేకరణ జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం అన్నారు. ఇందిరమ్మ చీరలతో మహిళలకు గౌరవం కల్పిస్తూ,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపారు అని కొనియాడారు. మహి ళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం,వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహ కారం అందిస్తుందన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..మహిళలకు 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించాలి ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు ఇవ్వాలి స్వయం సహాయక మహిళా భవనం ,కమ్యూనిటీ హాల్, మైనార్టీ శ్మశానవాటిక , ఆడిటో రియం , ఇండోర్ స్టేడియం నిర్మాణాల కోసం రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్థలం అప్పగిస్తే జరుగుతాయని తెలిపారు. పిజి కాలేజ్ కి పది ఎకరాలు మైనార్టీ స్కూల్ కి 10 ఎకరాలు ఇండోర్ స్టేడియనికి 5 ఎకరాలు ఇతరుల బోనాలకు 10 ఎకరాలు కేటాయించడం జరి గిందని అన్నాను శాసనసభ్యుల కోటలో ఇంకా రావాల్సిన 1400 ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,ఆర్డీ ఓ మహిపాల్ రెడ్డి ,గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి , మెప్మ పీడి హనుమంత్ రెడ్డి ,పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



# నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం

- నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు
- ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి
- మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

**మెదక్, జనవరి 20(సిరిన్యూస్) :** నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.అత్యాచార,పోక్సో కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతం చేసి,నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు హాజరు పరచాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్టు లను త్వరగా పొంది కేసులను ఫైనల్ చేయాలని సూచించారు. నెంబర్ పెండింగ్ కేసుల్లో సంబంధిత మెజిస్ట్రేట్‌లతో చర్చించి సీసీ నంబర్లు పొందాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో ముఖ్యంగా విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని,ప్రజల్లో భద్రతా భావం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. అలాగే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు.అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యం చేరే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. ప్రజలను రోడ్డు భద్రతపై చైతన్య వంతులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు జానా రెడ్డి, రేణుక రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జిల్లా ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ



- తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**అందోల్ జనవరి 20(సిరిన్యూస్) :** జోగిపేట శ్రీరామ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆందోల్ జోగిపేట పట్టణ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు. జోగిపేట ఆందోల్ ప్రాంతానికి చెందిన 327 మహిళా సంఘాలు, సుమారు 3,400 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు స్వంత భవనాలు, సమావేశాల కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు జోగిపేట, ఆందోల్ ప్రాంతాల్లో మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి రూ.4 కోట్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు దారి చూపించిన మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళా స్వయం సహాయక సంఘాల ఉద్యమానికి బీజం వేశారని గుర్తు చేశారు. ఆయన హయాంలో మండల సమాఖ్యలకు రూ.50 లక్షల నిధులు, పావలా వడ్డీ రుణాల పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రుణాలు సమయానికి చెల్లించే సంస్కృతిని ఆయననే తీసుకొచ్చారని అన్నారు. అనంతరం 2013లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వడ్డీ లేని రుణాల పథకాన్ని కొనసాగించగా, 2023లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రారంభించిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని, దాదాపు రూ.40 వేల కోట్ల రుణాలకు సంబంధించి రూ.74.26 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. అందోలు, ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటైతే స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో ఆందోల్‌లో ఐదు ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. అలాగే మహిళలకు నాణ్యతతో కూడిన చీరల పంపిణీ, సన్నబియ్యం సరఫరా, ఆర్టీసీ బస్సుల సౌకర్యాల మెరుగుదల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పాండు, పిడి మెప్మా ఎస్ బి రామాచారి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, అగ్రికల్చరల్ ఏ డి ఏ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఫారుకు డిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ ఆసియా సుల్తానా మున్సిపల్ కమిషనర్ రవీందర్, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు ఎస్ఎస్సి గ్రూప్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు రెండో రోజు విశేష స్పందన



- వినూత్న ఆవిష్కరణలతో విద్యార్థులను ఆకట్టుకున్న ప్రాజెక్టులు

**రామచంద్రపురం (సిరి న్యూస్ 20)** :కొల్లూరు క్యాంపస్‌లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుండి 23 వరకు నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్-2026 రెండో రోజు కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. రెండో రోజు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, సింపోజియం/చర్చా వేదికలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లు వినూత్న ఆలోచనలతో, శాస్త్రీయ దృష్టి కోణంతోరూపొందించ బడ్డాయని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన నికితా నాయక్ తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆవిష్కరణల ప్రతిభకు ఈ ఫెయిర్ అద్భుత వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. రెండో రోజున తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 18 వేలకు పైగా విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సైన్స్ ఫెయిర్ స్టాళ్లను సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలు, నమూనాలు, ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు శాస్త్ర సాంకేతికతపై అవగాహన పెంచుకున్నారు. కోడి వ్యర్థాలను (చికెన్ వ్యస్ట్) ఉపయోగించి చేపలకు ఆహారంగా మార్చే వ్యవసాయ విధానాన్ని, ఆపై చేపల వ్యర్థాలను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఆహారంగా మార్చే విధానాన్ని సీఎమ్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన దీక్షిత వివరించారు. ఈ ప్రాజెక్ట్ సస్టైనబుల్ అగ్రికల్చర్‌కు చక్కటి ఉదాహరణగా నిలిచింది.అలాగే అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్‌ప్లోరర్ రోవర్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), పటాన్‌చెరు కు చెందిన హెచ్. అర్చనా మాట్లాడుతూ, ఇంతటి అద్భుతమైన, విద్యా పరమైన ప్రయోగాలను చూడడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని, తన స్వంత ప్రయోగాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన జ్ఞానం ఈ సైన్స్ ఫెయిర్



ద్వారా పొందానని తెలిపారు. రోజంతా సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో సందర్శకుల రద్దీ కొనసాగింది. తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో జిజ్ఞాసను రేకెత్తించి, తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ ప్రపంచంతో అనుసంధానం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.



# తహసీల్దార్‌కు అదనపు మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు



**జహీరాబాద్ జనవరి (సిరి న్యూస్)** జహీరాబాద్ మండల తహసీల్దార్ పీ.దశరత్నును మున్సిపల్ కమిషనర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 19 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు కమిషనర్ కే. సత్య ప్రణవ్ శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నందున తహసీల్దార్ కు కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉండగా గ్రూప్-1 నుంచి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడంతోనే ఎన్నికలొచ్చాయి. ఎన్నికల నిర్వహణపై అవగాహన లేని కారణంగా కలెక్టర్ ఆదేశాలతో కొంతకాలంగా తహసీల్దార్ ఎన్నికల విధులను పర్యవేక్షిస్తున్న సదరు తహసీల్దార్ ప్రస్తుతం పూర్తి బాధ్యతలు చేపట్టారు.

# కళ్యాణి లక్ష్మి చెక్కులు అందజేత




**సదాశివపేట. జనవరి 20. (సిరి న్యూస్) :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా నాగులపల్లి సర్పంచ్ విజయలక్ష్మి శివానంద్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులు కర్మాని పూలమ్మ, వడ్ల నాగలక్ష్మి, పెద్ద జోగు పుణ్యమ్మ లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగులపల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శివానంద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, ఉప సర్పంచ్ పద్మారావు, పెద్ద జోగు ప్రభు, కర్మాని మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ల గ్రామ పంచాయతీలో కోతుల బెడద నివారణే ప్రధాన ఎజెండా

- ఊట్ల గ్రామం మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న మహేష్ హామీ



**జిన్నారం జనవరి 20 (సిరి న్యూస్):** జిన్నారం మున్సిపాలిటీ ఊట్ల గ్రామం లో కోతులు బెండద చాలా ఎక్కువ గా ఉంది ప్రజలను చాలా ఇబ్బందులు పెడుతున్న కోతులు తరిమి కొడతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన మహేష్ నన్ను గెలిపించండి కోతులును తరిమేస్తా ప్రజల ను ఇబ్బందులు పెడుతున్న కోతులు చిన్నపిల్లల్ని కరుస్తూ సరాసరిగా ఇంట్లోకి వచ్చి తినే వస్తువులు లాకెళ్లి పోతున్నాయి లేదంటే కరుస్తున్నాయి రాత్రి పగలు అని తేడా లేకుండా ఇల్లుపికి పందిరేస్తున్నాయి .గ్రామంలో వ్యవసాయ దారులు క్షోభ అనుభవిస్తున్నారు వ్యవసాయం వరి నారు పికి పారేస్తున్నాయి కూరగాయల చెట్లు గేదలకు పెట్టె పచ్చి కూడా చెల్లచెదురు చేస్తున్నాయి గ్రామ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కోతులను సొంత డబ్బులతో పట్టించి అటవీ ప్రాంతాల్లో సురక్షితంగా ఉండేలా పంపిస్తా గ్రామం లో కొండేంగలు తెచ్చి పెడతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన ఊట్ల గ్రామ మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న మహేష్ తెలిపారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# 6వ వార్డులో బీఆర్ఎస్ బాకీ కార్డులు విస్తృత ఇంటింటి ప్రచారం

- బీఆర్ఎస్ 6వ వార్డ్ ఇన్‌చార్జి రొయ్యల సత్యం



**అందోల్ జనవరి 20 (సిరిన్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 6వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చడం లేదని మహిళలకు నాలుగు నెలల పెన్షన్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చేయకుండా ఏదైతే ఐదు లక్షలు ఇస్తామని మాట ఇచ్చారు అది కూడా మర్చిపోయారని, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని పల్లె వెంకటరమణ అన్నాను అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని,రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుని ఇంటింటికి ప్రచారం చేసి ఓటర్లకు తెలియ పరుస్తున్నారు. ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సమాధానం చెప్పమని అడగటం వాళ్ళ బాధ్యత అని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇచ్చిన మాట ప్రకారం ఒక తులం బంగారం ప్రతి ఆడబిడ్డకు ఎందుకు అందించలేరని కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని రొయ్యల సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రొయ్యల సత్యం, , బిఆర్ఎస్ నాయకులు రొయ్యల శేఖర్, ఆది అశోక్, రొయ్యల పవన్ , దాసరి శ్రీశైలం, పోతుల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపొద్దు

- వాహనదారులకు కోహిర్ ఎస్సై హెచ్చరిక



**ఝరాసంగం జనవరి 20 సిరి న్యూస్ :** రహదారి భద్రతపై అవగాహన కల్పించే 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా కోహిర్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. కోహిర్ ఎస్సై నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రాణాలు పణంగా పెట్టవద్దు ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు, వారిని నమ్ముకుని ప్రయాణించే సామాన్య ప్రజల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మిమ్మల్ని నమ్ముకుని ఆటో ఎక్కే ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మీపై ఉంది. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు" అని ఆయన హితవు పలికారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి డ్రైవర్ తమ కుటుంబాన్ని మరియు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంతో వాహనదారుల్లో చైతన్యం కల్పించే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారుల కొరడా



**అమీన్ పూర్, జనవరి 20, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని పటేల్ గూడ సృజన లక్ష్మీ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాలతో ఏసిటీ పవన్ టిపిబివో రోహన్ సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ మరియు పోలీస్ శాఖల సమన్వయంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లాటు కొనేటప్పుడు సరి అయిందా కాద పరిశీలన చేసుకోవాలని, నిర్మాణం చేసేటప్పుడు జిహెచ్ఎంసి కార్యాలయంలో సరైన పత్రాలు సమర్పించి అనుమతులు పొందాకే నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు, అనుమతులకు విరుద్ధంగ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది, రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి ఇస్నాపూర్ గ్రామ బీఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యులు, నాయకులు



**అమీన్ పూర్, జనవరి 20, (సిరిన్యూస్):** ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ మరియు వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం, ప్రతి పేదవాడికి కడుపు నింపాలని అహర్నిశలు కష్టపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాల కి ఆకర్షితులై ఈరోజు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరామని ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరుకలు



**జిన్నారం జనవరి 20. ( సిరి న్యూస్ ):** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన బిజెపి సీనియర్ నాయకులు ఎల్లన్న గారి వెంకటేష్ యాదవ్, అనంతగిరి యాదవ్ ,కొన్ని మల్లేష్, గుర్రాల మల్లేష్, అయిలయ్య బాబు ,కృష్ణ, బాల నరసింహ, రమేష్, కుమార్, నరేష్ , మహేష్, ఎల్లేష్ , నవీన్, శ్రీశైలం, ఎల్లేష్, మల్లేష్ ,రవి, ఆంజనేయులు బి ఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్, ఇది గాని మల్లేష్, శ్రీరాములు, నర్సింగరావు, భాస్కర్ చిన్న శ్రీనివాస్, రమేష్, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# గుమ్మడిదల మహిళకు అరుదైన గౌరవం

- ఢిల్లీ గణతంత్ర వేడుకలు ఆహ్వానం
- ఆనందం వ్యక్తం చేసిన మౌనిక ఉదయ్ కుమార్






**గుమ్మడిదల, జనవరి 20 ( సిరి న్యూస్ ):** ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు గుమ్మడిదల మహిళను ఆహ్వానించారు. మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదల గ్రామానికి చెందిన చెన్నంశెట్టి మౌనిక ఉదయ్ కుమార్ కు ఈ ఆహ్వానం లభించండి. ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా చూసేందుకు ఆహ్వానం రావడం సంతోషకరంగా ఉందన్నారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కాయిర్ బోర్డు, మహిళా కాయిర్ యోజన కింద ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్తలను వారి జీవిత భాగస్వాములతో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ వేడుకను వీక్షించడానికి తమకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని మహిళా పారిశ్రామికవేత్త చెన్నంశెట్టి మౌనిక ఉదయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఐదుగురు మహిళా పారిశ్రామికవేత్తలు ఎంపిక కాగా అందులో తాము ఒక్కరమని ఇలాంటి అవకాశం రావడం చాలా సంతోషమని తెలియజేశారు..



- వాహనాలను జాగ్రత్తగా నడపాలి
- ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- సీఐ వెంకటేష్



# ఆటో, లారీ డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**సదాశివపేట. జనవరి 20. (సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో రోడ్ సేఫ్టీ కోసం ఒక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ రహదారి భద్రతానియమాలు, ప్రమాదాలనునివారించడానికి తీసుకోవలసిన జాగ్రతలు గురించి ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు.మద్యం సేవించి వాహనం నడపకూడదు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్, లేకుండా డ్రైవింగ్ చేయకూడదు. రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు. వాహనాలను జాగ్రత్తగా నడపాలి, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థలానికి చేర్చాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపకూడదు. లైన్ క్రాసింగ్, లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయకూడదు. ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి ఆహ్వాన పత్రిక

- ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న (లడ్డు)



**సదాశివపేట. జనవరి 20. (సిరి న్యూస్) :** శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలకు టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఈశ్వర మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జారి వెంకన్న (లడ్డు) మాట్లాడుతూ బుధవారం జరగబోయే మార్కండేయ జయంతోత్సవాలకు నిర్మల జగ్గారెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కండేయ జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించను న్నామని అన్నారు. పట్టణంలోని పద్మశాలి మహిళలందరూ కలశముల ఊరేగింపులో పాల్గొనాలని కోరారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ మహా అన్నప్రసాదవితరణనిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, సంగారెడ్డి నియోజక ఇంఛార్జి చేర్యాల ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజు గౌడ్,రాయిపాడ్ రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్,తుకారాం, బిట్ల ప్రేమ్ కుమార్, నాగేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం



**గుమ్మడిదల జనవరి 20 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ కి జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగిస్తుందని గుమ్మడిదల మండల సోషల్ మీడియా కన్వీనర్ లోకల్ సందీప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయినా సిరి న్యూస్ తో మాట్లాడుతూ మొదటిసారిగా గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి పథకం, మహిళలకు చీరల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటి ముందుకు చెరు తాయని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి అంకితభావంతో పని చేయాలని అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం





**పెద్ద శంకరంపేట జనవరి 20 సిరి న్యూస్) :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రియాంక కాలనీలో వెలిసిన పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవాన్ని కాలనీ కమిటీ ఘనంగా నిర్వహించింది.. పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. తెల్లవారుజామునుండే పంచామృత అభిషేకం హోమాను నిర్వహించగా ఆలయం వేదమంత్రోచ్ఛరణలతో మార్మోగింది.. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ముక్కులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు..మాజీ సర్పంచ్ విగ్రం నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం తనయుడు విగ్రం ప్రభాకర్ గౌడ్ దంపతులు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. సాయంత్రం కాలనీలోని మహిళలు సాంప్రదాయ వస్త్రాదరణతో తలపై బోనాలు ఎత్తి ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు.. మహిళల బోనాల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..

# ఫార్మర్ రిజిస్ట్రీ రైతులందరు నమోదు చేయించుకోవాలి



**పెద్ద శంకరంపేట జనవరి 20 సిరి న్యూస్) :** రైతు నమోదు ఎందుకంటె రైతులకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య వస్తుంది దీని ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల సబ్సిడీ నగదు నేరుగా రైతుల అకౌంట్ లోకి జమ చేయబడుతుంది అనగా పీఎం కిసాన్, ఫసల్ భీమా యోజన మరియు ముందు ముందు వచ్చే ఏ రైతు పథకాలైన దీని ద్వారానే చేయవలసి ఉంటుంది మండలంలో 16500 మంది రైతులున్నారు, ఇప్పటి వరకు 45 శాతం రైతులు నమోదు చేయించుకున్నారు కావున రైతులు మీసేవ ద్వారా కానీ లేదా వ్యవసాయ అధికారుల ద్వారా కానీ మీ ఆధార్, పట్టాపాసుబుక్ మరియు బ్యాంకు పాస్ పుస్తకం చూపించి నమోదు చేయించుకుంటే 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుంది.కావున సంబంధిత గ్రామ సర్పంచులు, సెక్రటరీలు సహకరించగలరని వివరించడం జరిగింది, కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్, సెక్రటరీ ఏ ఈ ఓ వినీత్, అఖిల్, సుభాష్,ఎం ఏ ఓ నాగం కృష్ణ ఉన్నారు..

# పైతర గ్రామంలో మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొల్చారం డిసెంబర్ 20 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు గ్రామ ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవితేజ రెడ్డి మాట్లాడుతూ మల్లారెడ్డి ఆస్పత్రి సిబ్బంది తన గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు వైద్య సిబ్బంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ తో పాటు ఇన్ పేషంట్ ఉన్నవారిని తమ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు



# ఇచ్చిన నోటీసు గడువు దాటినా వెంచర్ పై చర్యలు శూన్యం

- కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న అధికారుల మమకారం





The Village Secretary,
Shankapur Village,
Narsingi Mandal,
Medak District.

Subject: Reply to Notice dated 07-01-2026 Regarding Installation of Gate in the Venture

Respected Sir/Madam,

With reference to the notice dated 07-01-2026, which we received on the same date, we, the plot owners of the said venture situated at Shankapur Village, respectfully submit the following for your kind consideration:

The gate has been installed only as a temporary protective measure to safeguard our plots from encroachment by outsiders and nearby villagers. The intention is purely for security purposes and not to obstruct any lawful access.

Further, we respectfully submit that one set of keys of the gate will be handed over to the Gram Panchayat. In case any Raithu (farmer) requires access to his agricultural land, he may obtain the key through the Sarpanch/Gram Panchayat, ensuring lawful and regulated access.

We also clarify that no boundary walls or permanent constructions on either side of the venture have been constructed by the layout owner or the plot owners.

**నార్సింగి, జనవరి 20 (సిరి న్యూస్) :** శంఖాపూర్ లోని సర్వే నం 278 పీ, 279 పీ లో శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి వెంచర్ లో అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసి స్థానిక రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సమస్య పరిష్కరించాలని రైతులు ప్రజా వాణి లో కలెక్టర్ కు, డీపీఓ కు వినతి పత్రాలు సమర్పించారు. సమస్య పరిష్కారం కోసం డీపీఓ యాదయ్య ఆదేశాల మేరకు ఈ నెల 7 న గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక వెంచర్ గేటు పై నోటీసులు అంటించారు. ఆ నోటీసులో వెంచర్ కు ఎల్.ఆర్.ఆర్.ఓ.సీ. నం 14/2014 /ఈ పీ/డీ టీ సీ పీ ఓ /మెదక్ డేట్ 13/02/2024 ప్రకారం అనెక్జర్ లోని క్రమ సంఖ్య 8 లో ఓపెన్ వెంచర్ గా అనుమతులు ఉన్నాయని, అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన గేటు, గోడలు రెండు రోజులలో తొలగించించాలని లేకపోతే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టంగా పేర్కొన్నారు. నోటీసు పై స్పందించిన వెంచర్ నిర్వాహకులు ఆ నోటీసుకు జవాబుగా తాము గోడలు తమ ఆస్తికి రక్షణగా ఏర్పాటు చేసుకున్నామని, రైతుకు రాకపోకల కోసం ఇబ్బందులు కలగకుండా గేటు తాళం



చెవులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అప్పజెప్పామని ఇచ్చిన నోటీసుకు సంబంధం లేకుండా ఈ నెల 9 న జవాబు ఇచ్చారు. నోటీసులో పేర్కొన్న విషయానికి సంబంధం లేకుండా ఇచ్చిన జవాబు కు, అధికారిక నోటీసు ప్రకారం గోడలు, గేటు తొలగించాలని పేర్కొన్నా ఆ విషయమై అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణ ప్రజలు చిన్న తప్పిదం చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకోవడం లో అధికారులు చూపే తొందర, శ్రద్ధ నియమాలకు, పొందిన అనుమతులకు విరుద్ధంగా గోడలు, గేటు ఏర్పాటు చేసిన వెంచర్, వెంచర్ నిర్వాహకుల పై అధికారులకు ఎందుకంత మమకారమో అర్థం అవ్వడం లేదని చర్చించుకుంటున్నారు. అధికారులు రెండు రోజుల గడువును పేర్కొంటూ నోటీసులు పంపి 13 రోజులు గడిచినా, నోటీసుకు సంబంధం లేకుండా వెంచర్ నిర్వాహకులు పంపిన జవాబు అంది 11 రోజులు దాటినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానిక విలేఖరులు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య ను వివరణ కోరారు. ఈ వారంలో తానే స్వయంగా వెంచర్ ను సందర్శించి తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. రైతులకు దారి సమస్య (వెంచర్ గేటు, గోడలు) ఏర్పడి దాదాపు మూడు నెలల కాలం దాటినా పరిష్కారం కానీ సమస్య ఇప్పుడు డీ.ఎల్.పీ.ఓ యాదయ్య పరిష్కారం చేస్తారా అన్నది వేచి చూడాల్సిన విషయం.



మం:నార్సింగి జిల్లా:మెదక్

ప్రత్యేక నోటీసు

తేది: 07.01.2026

సంప్రదింపు:- Lr.Roc.No: 14/2024/EP/DTCPO/MEDAK, Date:13.02.2024

# మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని సందర్శించిన శ్రీలంక దేశస్తులు



**తూప్రాన్ జనవరి 20 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని మంగళవారం రోజు శ్రీలంక దేశానికి చెందిన మేయర్ల బృందం ఎన్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో సందర్శించారు గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ వారికి వివరించడం జరిగింది అంతకుముందు కర్ణాటక తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించారు మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు రాక్ గార్డెన్ డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు అంగన్వాడీల పనితీరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాల పనితీరుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు మల్కాపూర్ అంచలంచెలుగా అభివృద్ధి చెంది మోడల్ విలేజ్ గా మారిన విధానాన్ని శ్రీలంక ప్రజా ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు అలాగే తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయాన్ని శ్రీలంక ప్రజాప్రతినిధుల బృందం సందర్శించి అధికారుల పనితీరుపై ఆరా తీశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ ఎన్ ఐ ఆర్ డి ప్రతినిధి ఆశాలత ఎంపీ ఓ సంతోష్ రెడ్డి ఉప సర్పంచ్ పల్లెపాటి స్వామి టీజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ సత్యం పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు మేకిన్ యువత అంగన్వాడి టీచర్లు స్వర్ణలత లావణ్య ఆశా వర్కర్ ఇందిరా వివో ఏ సంతోష పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



**నర్సాపూర్ జనవరి 20 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో మంగళవారం సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు సమావేశానికి ముఖ్యఅతిథిగా వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఆరు గ్యారెంటీలు అమలు కొంత విషయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు మున్సిపల్ ఎన్నికలలో అందరి అభిప్రాయం తీసుకొని పారదర్శకంగా పార్టీ అభ్యర్థిని నిర్ణయిస్తుందని నర్సాపూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరికి వెళ్లి భరించాలని టిఆర్ఎస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని హరీష్ రావు అబద్ధాలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టుతున్నారని 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చేసిందో అందరికీ తెలుసు అన్నారు నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత డబల్ బెడ్రూంలు పునర్నిర్మాణం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా దంతాల చైర్మన్ సువాసిని రెడ్డి మండల అధ్యక్షులు మల్లేశం వివిధ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా..



**రామాయంపేట, జనవరి 20 సిరి న్యూస్) :** రామాయంపేట మున్సిపాలిటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ గేటు ముందు బైఠాయించిన బిజెపి నాయకులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. సంవత్సర కాలంలో 15వ ఫైనాన్స్ నుంచి విడుదలైన నిధులలో సుమారులకు 90 లక్షల రూపాయల మేర అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిషనర్ దేవేందర్, తో పాటు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ర్యాలీగా వెళ్లిన బిజెపి నాయకులు తహసీల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. రెండు రోజుల్లో మున్సిపల్ కమిషనర్ పై చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రాగి రాములు , ఓబీసీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ చితల శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మన్నె ప్రవీణ్ రాజు, అక్కల అనిల్, పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజు,భరత్, వెంకట్, స్వామి,యువ మోర్చా నాయకులు కన్నయ్య, మహిళా మోర్చా సభ్యులు లావణ్య ,మాజీ అధ్యక్షులు దయానంద్ ,బాను చందర్, సీనియర్ నాయకులు దామోదర్ ,ముత్తయ్య , ముఖ్యనాయకులు నవాత్ రాజు, కటికే కార్తీక్, బాసం అనిల్, గిరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు



# హరీష్ రావు జీవితం తెరిచిన పుస్తకం



**కౌడిపల్లి జనవరి 20 ( సిరి న్యూస్) :** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జీవితం తెరిచిన పుస్తకం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ సిట్ విచారణకు ఆదేశించిన ఒరిగేదేమీ లేదని ఉద్యమ తెలంగాణ వీరుడు హరీష్ రావు కు అక్రమ కేసులు కొత్తేమి కాదని ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని సెట్ విచారణకు హాజరు తో హరీష్ రావు దే పై చేయి అయిందని మండల బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ హెచ్చరించారు. మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు కు కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ విచారణకు పిలవడం , సందర్బంగా కౌడిపల్లి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన కప్పిపుచ్చుకునేందుకే సిట్ విచారణ కు తెర లేపిందని, సుప్రీంకోర్టు హైకోర్టులో ఫోన్ టాపింగ్ కేసులో హరీష్ రావు ప్రేమేం లేదని మొట్టకాయలు వేసినప్పటికీ రేవంత్ సర్కార్ కక్షకు సాధింపు చర్యలకే హరీష్ రావు పై విచారణకు ఆదేశించిందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులపై కావాలని అక్రమ కేసులు వేస్తున్నారని అలాంటి పిరికి చర్యకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలోనే ఎన్నో అక్రమ కేసుల కు ఎదురొడ్డి తెలంగాణ సాధించామని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే దమ్ము ధైర్యం లేక తెలంగాణ ఉద్యమకారుల మీద అనవసరపు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఇలాంటి చర్యలకు భయపడే ప్రసక్తి లేదని అన్నారు హరీష్ రావు జోలికొస్తే గ్రామస్థాయి నుండి ఉద్యమాలు మొదలుపెడదామని హరీష్ రావు మచ్చలేని నాయకుడని ఆయన జీవితం ఒక తెరిచిన పుస్తకం అని ఎన్ని మరకలు పూయాలన్నా తిరిగి కాంగ్రెస్ మీదనే ఆ రంగులు పడతాయని ఆయన హెచ్చరించారు .అక్రమ కేసులు పెట్టి వేధిస్తే ఉద్యమ నేతలు ఇంకా బలపడతామన్నారు. మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రావడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది బొగ్గు అక్రమలపై నిలదీసినందుకే హరీష్ రావు పై సీట్ విచారణ లేవనెత్తుతుందని మండిపడ్డారు. ఎన్ని సీట్ విచారణలు జరిపిన ఉద్యమ నేత హరీష్ రావు రెట్టింపు జన బలం పెరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులకు పాల్పడితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- **డైవర్ట్ పాలిటిక్స్ కు అధరం బెదరం**
- **బొగ్గు కుంభకోణం లేవ నెత్తినందుకే సిట్ నోటీసులు**
- **తెలంగాణ ఉద్యోగమకారులకు కేసులు ఏమీ కొత్త కాదు**
- **న్యాయం గెలుస్తది ధర్మం నిలుస్తది**
- **ఉద్యమ వీరుడు ఎప్పటికీ బెదరడు**
- **హరీష్ రావుకు నోటీసులు కాంగ్రెస్ అసమర్ధ పాలనకు నిదర్శనం**
- **అక్రమ కేసులు లేవనెత్తితే గ్రామస్థాయి నుంచి ఉద్యమం మొదలు పెడతాం**
- **హామీలు అమలు చేయలేక డైవర్ట్ పాలిటిక్స్**
- **మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్**

# ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి





**టేక్మాల్ డిసెంబర్ 20: సిరి న్యూస్) :** యాంత్రికమయమైన జీవన విధానంలో ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చొరవ చూపాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక వ్యాయామం తదితర జాగ్రత్తలు తీసుకోవాలని కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ సూచించారు. మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి ఎం.ఎన్.ఆర్ మెడికల్ కాలేజి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఎంఎన్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కుసంగి గ్రామ ప్రజలందరికీ ఉచితంగా బిపి షుగర్ జ్వరం కిడ్నీ న్యూరో సర్జరీ కంటి పరీక్షలు చెక్ చేయడమైనది. ఎంఎన్ఆర్ హాస్పిటల్ వైద్య బృందంచే అందరికీ వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆసుపత్రికి సంబంధించి ప్రజలకు వైద్యానికి సంబంధించి గ్రామస్తులందరికీ ఉచితంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు ద్వారా ఎంఎన్ఆర్ హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో అన్ని వైద్య సేవలు అందించే విధంగా అందరికీ జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన ఎం ఎన్ ఆర్ ఆసుపత్రి యాజమాన్యానికి వైద్య సిబ్బందికి మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుబ్బారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు నారాయణ గౌడ్ వెంకట్ శ్రీనివాస్ లక్ష్మయ్య అడివయ్య రామ్ రెడ్డి రమేష్ ఆంజనేయులు యాద గౌడ్ అనిల్ గౌడ్ యాదయ్య ఎంఎన్ఆర్ వైద్య సిబ్బంది ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గిరిజన రైతు మృతి



**కౌడిపల్లి జనవరి 20 ( సిరి న్యూస్)** చికిత్స పొందుతూ గిరిజన రైతు మృతి చెందిన సంఘటన కౌడిపల్లి పంచాయతీ పరిధి బతుకమ్మ తండాలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బతుకమ్మ తండాకు చెందిన దేవసత్ సర్వేశ్ 57 , సం ,, వృత్తి వ్యవసాయ కాగా తన వ్యవసాయ పొలంలో బోర్లు వేసి, నూతన ఇల్లు నిర్మించి, పిల్లల పెళ్లిళ్లు చేయడంతో 8 లక్షల వరకు అప్పు అయిందని అప్పు ఎలా తీర్చాలని మనోవేదనతో ఈనెల 11వ తేదీన తన వ్యవసాయ పొలంలో గడ్డి మందు తాగడంతో కుటుంబ సభ్యులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రి హైదరాబాద్ తరలించారు .చికిత్స పొందుతూ సర్వేశ్ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు . మృతుని కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమర్ తెలిపారు. మృతుడు సర్వేశ్ కు భార్య మరో ని కుమారులు అనిల్ ,సుధాకర్ ఉన్నారు.

# బానోత్ బద్య అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**శివంపేట్ జనవరి 20 ( సిరి న్యూస్) :** శివంపేట్ మండలం టిక్యదేవామ్మగూడెం గ్రామపంచాయతీ లో అనారోగ్యం తో బానోత్ బాధ్య చనిపోవడం జరిగింది. ఆ కుటుంబానికి పరామర్శించి అంత్యక్రియల కు సర్పంచ్ తేజస్విని రాజేందర్ నాయక్ తన సొంత నిధులు నుండి 5000 లు ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబానికి నేనున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



**శివంపేట్ జనవరి 20 ( సిరి న్యూస్):** బాల్య వివాహాలు చేసుకోవద్దని, బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సర్పంచ్ విజయ వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం శివ్వంపేట మండలం కొంతన్ పల్లి ఉన్నత పాఠశాలలో డిడబ్ల్యుఓ (జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి) హేమా భార్గవి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొంతన్ పల్లి ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వివాహ వయసు రానిది పిల్లలు పెళ్లి చేసుకోవద్దని తెలిపారు. చదువుతూనే బంగారు భవిష్యత్తు ఉంటుందని పెళ్లీడు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లలు పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడంతో ఇబ్బందులు వస్తాయన్నారు. గ్రామాలు, తండాలలో బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహం జరిగినట్లు తెలిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని అభివృద్ధికి రావాలన్నారు. త్వరలోనే తల్లిదండ్రులకు కూడా అవగాహన కార్యక్రమం పెడతాను అని ఈ కార్యక్రమంలో తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ కవిత, హెచ్ఎం.. సునంద, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రాధిక, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు ,విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.










## ఆహ్లాదాన్ని పంచుతున్న దేవతల చెరువు

# గోనె మైసమ్మ తల్లి

**వెల్దుర్తి, జనవరి 20, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న దేవతల చెరువు పక్కనే ఉన్న గోన మైసమ్మ ఆలయానికి ప్రతిరోజు అలాగే ప్రతి గురు ఆదివారాల్లో అధిక సంఖ్యలో భక్తులు పర్యాటకులు వచ్చి ఆహ్లాదాన్ని ఆనందంగా గడుపుతారు. ఆదివారం వచ్చిందంటే చాలు పెద్ద ఎత్తున సిటీ నలు మూలల నుండి చిన్నారులు తల్లిదండ్రులు ఇక్కడికి వచ్చి సంతోషంగా గడిపి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు. చుట్టూ పచ్చని చెట్లతో అలాగే నిండుకుండలా ఉన్న దేవతల చెరువు చూస్తూ అక్కడికి వచ్చిన పర్యాటకులు అలాగే భక్తులు ఆ రోజు మొత్తం సంతోషంగా గడుపుతున్నారు. వచ్చే వారికి ఫారెస్ట్ పార్క్ ఎంతగానో సినిమా షూటింగ్లకు అవసపడే వ్యూ పాయింట్స్ కూడా ఇక్కడ ఉన్నాయని వచ్చిన పర్యాటకులు అంటున్నారు. ఆదివారం వందల సంఖ్యలో పర్యాటకులు వచ్చి ఇక్కడ అడవి ప్రాంతాన్ని అలాగే పక్షుల కిలకిల రాగాలను నిండుకుండలా ఉన్న దేవతల చెరువు వద్దకు వెళ్లి పకృతిని ఆస్వాదిస్తుంటారు. ఒకసారి ఈ ఆలయానికి అలాగే ఈ అటవీ ప్రాంతానికి వచ్చిన వారు మళ్లీ మళ్లీ రావాలని చెప్పి కోరుకుంటున్నారు. అటవీశాఖ అధికారులు వేసవికాలంలో అటవీ జంతువులు అలాగే పక్షుల కొరకు చెరువు లో నీటిని ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడికి చాలా వరకు వలస పక్షులు వేసవిలో ఇక్కడ చెరువులో సేద తీసుకుంటాయి. ప్రతిరోజు వాకింగ్కు వచ్చే ఎంతోమంది ఆరోగ్యం తో పాటు ఆనందాన్ని కూడా పొందుతున్నారు. ఇక్కడ మెరుగైన సత్రాలు అలాగే మంచినీటి సౌకర్యము ఉన్న ఇంకా కొంచెం మెరుగుపరచాలని చెప్పి భక్తులు, పర్యాటకులు, కోరుకుంటున్నారు. ప్రతిరోజు సిటీలో ఎంతో బిజీగా ఉన్న ఉద్యోగులు వ్యాపారస్తులు శని ఆదివారాలు వచ్చిందంటే వారి పిల్లలతో కలిసి ఇక్కడికి వచ్చి అమ్మవారి ఆశీర్వాదం అలాగే వినోదం కూడా పొందుతున్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జనవరి 20(సిరిన్యూస్)** :రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు.మైనర్ రిపేర్ల కోసం చెక్‌లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు. లెస్ ప్లాస్టిక్,లెస్ పేపర్,లెస్ పవర్ ను సమర్థవంతంగా అమలు చేయాలి ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని,కార్యాలయాల ఫైల్స్ అన్ని ఈ ఆఫీసులో ఉండాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం తగ్గించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**మెదక్ జనవరి 20(సిరిన్యూస్) :** ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..జనవరి 25న మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహణ ఉంటుందన్నారు.. 18 సంవత్సరాల నిండిన ప్రతి యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు పాత్రను బలపరచడం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువత అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఓటింగ్‌లో చురుకుగా పాల్గొనడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఓటరు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,ఎన్నికల అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.